SAGAR BOREWELLS
Wishes a Happy DUSSERA
Pro. M.Rameshbabu
Ph: 7981075683, 9652246869
Mangalagiri

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU


WISH YOU A HAPPY DUSSERA
Ph: 0866-2452129

9440662699 www.rajadhanivartalu.com | rajadhanivartalu | rajadhaniv | Postal Regd No: GTR/84/2019-21 | RNI: APTEL/2015/66622 | స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):45 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ. 2.00 సోమవారం11-ఆదివారం17,అక్టోబర్ 2021



అక్టోబర్ 15- భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ ఫౌండర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ జయంతి-సర్ సయ్యద్ డే అక్టోబర్ 17 సందర్భంగా...

State Control Room
Number: 0866 2410978
Covid -Health Advisory
Helpline: 104

# గ్రీన్ సిటీ గా అమరావతి?

- 15 వ ఆర్థిక సంఘం ప్రతిపాదన
- ఒప్పుకుంటే అమరావతికి వెయ్యికోట్లు, సెకండ్ ఆప్షన్ విశాఖ

- **కొత్త నగర నిర్మాణంలో పోటీ ఆధారిత నిధులు మంజూరు చేయనున్న 15 వ ఆర్థిక సంఘం**
- **కేంద్రం నైపుణ్య కమిటీని జనవరి 31 ,2022 లోపు నియమించి, ఈ గ్రాంటును పొందటానికి అర్హతలను నిర్ణయించటం**
- **బిడ్ ను సెప్టెంబర్ 31, 2022 అందుబాటులోకి**
- **ఎంపికైన వారిని 31 డిసెంబర్ 2022 అనౌన్స్ చేయటం**
- **మొదటి విడత నిధుల విడుదల 31 మార్చ్ 2023 నాటికీ , తరువాత ప్రాజెక్ట్ పురోగతిని బట్టి నిధులు మంజూరు**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీలో మూడు రాజధానుల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇటీవల రాజధాని అమరావతి అభివృద్ధికి జగన్ సర్కార్ కు ఒక మంచి ఆఫర్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన కొత్త నగరాల పథకంలో భాగంగా 15వ ఆర్థిక సంఘం అమరావతి వంటి కొత్తగా అభివృద్ధి చెందుతున్న గ్రీన్ ఫీల్డ్ నగరాలకు వెయ్యి కోట్ల చొప్పున గ్రాంట్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఇప్పుడు అమరావతి కోసం జగన్ సర్కార్ పోటీ పడుతుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. పరిపాలన రాజధానిగా విశాఖను అభివృద్ధి చేయాలనుకున్న వైసీపీ ప్రభుత్వం, ఇప్పుడు అమరావతి విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడవలసిందే.

అమరావతి రాజధాని నిర్మాణం ఏపీలో గత టీడీపీ ప్రభుత్వం తెరపైకి తెచ్చినప్పటికీ అమరావతి రాజధాని నిర్మాణం నిర్లక్ష్యంతో, అనాలోచిత నిర్ణయాలతో, బడా బాబుల ఏక పక్ష నిర్ణయాలతో నత్తనడకన సాగింది. ఇంకా నిధుల కొరతతో పాటు ఇతరత్రా సమస్యల కారణంగా అమరావతి దూకుడుగా ముందడుగు వేయలేకపోయింది. దీనికి తోడు రాజకీయ కారణాలు, అవివేక ఆర్థిక పరమైన కోణాలు కూడా. దీంతో అమరావతి రాజధాని నిర్మాణంపై నీలినీడలు కమ్ముకున్నాయి. అదే సమయంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ సర్కార్ అమరావతి నుంచి పరిపాలన రాజధాని తరలింపుకు వ్యూహాలు సిద్ధం చేసింది. ముడు రాజధానుల ఏర్పాటు మూడు ప్రాంతాలు అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నారా అంటే ఇప్పటివరకు ఏమీ జరుగలేదు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణం కలగా నే మారిపోనుందా ! ఈ నేపథ్యంలో మూలనపడిన అమరావతి రాజధాని నిర్మాణాన్ని పట్టాలెక్కించేందుకు వైసీపీ సర్కార్ పలు దఫాలుగా త్వరలోనే అభివృద్ధి చేస్తామని, చేయనున్నామని అనేక మంత్రుల ద్వారా పత్రికా ప్రకటనలు చేసింది.

ఇలాంటి తరుణంలో అమరావతి వంటి నగరానికి నిధులు ఇచ్చేందుకు సిద్ధమన్న కేంద్రం ప్రతిపాదనలు స్థానికుల్లో ఆసక్తిరేపుతున్నాయి. కేంద్రం కొత్త నగరాల అభివృద్ధి దేశవ్యాప్తంగా 8 కొత్త నగరాలు అభివృద్ధి చేయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం. తాజాగా గ్రీన్ ఫీల్డ్ నగరాలు (కొత్తగా నిర్మించే నగరాలు), బ్రౌన్ ఫీల్డ్ నగరాలు (ఇప్పటికే ఉనికిలో ఉండి విస్తరిస్తున్ననగరాలకు) ఇందులో చోటివ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కొత్తగా అభివృద్ధి చేస్తూ విస్తరణకు సాధ్యమైనంత ఎక్కువ అవకాశాలు ఉండి, అభివృద్ధి పనులు కూడా సులువుగా చేసేందుకు వీలున్న నగరాలను ఎంపిక చేయబోతున్నారు. ఈ రేసులో దేశవ్యాప్తంగా పలు నగరాలు పోటీ పడబోతున్నాయి. ఇందులో కేవలం 8 నగరాలకు మాత్రమే అవకాశం దక్కబోతోంది. ఇలా ఎంపికైన ఒక్కో నగరానికి వెయ్యి కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద కేంద్రం ఇస్తుంది. తద్వారా మిగతా మొత్తాన్ని బహిరంగ మార్కెట్ ద్వారా తెచ్చుకునేందుకు వీలు కూడా కలుగుతుంది.

ఇందుకోసం కొన్ని మార్గదర్శకాలను కూడా కేంద్రం విడుదల చేసింది. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండే నగరాలు సులువుగా ఈ రేసులో పోటీ పడబోతున్నాయి. మరి ఇదే కోవలోకి వస్తున్న గ్రీన్ ఫీల్డ్ నగరం అమరావతి కూడా ఇందులో పోటీ పడేందుకు ఎక్కువ శాతం అర్హతలు కలిగి ఉంది.

**అమరావతా ? విశాఖా ?**

అమరావతి నగరాన్ని ఎంపిక చేసేందుకు కేంద్రం జారీ చేసిన గ్రీన్ ఫీల్డ్ సిటీల మార్గదర్శకాలు సరిపోతున్నాయి. అలాగే విస్తరిస్తున్న నగరంగా బ్రౌన్ ఫీల్డ్ సిటీగా విశాఖను కూడా పోటీలో నిలిపేందుకు అవకాశం ఉంది. దీంతో ఇప్పుడు జగన్ సర్కార్ అమరావతిని ప్రమోట్ చేస్తుందా లేక విశాఖను ఎంచుకుంటుందా అన్న చర్చ కూడా మొదలైంది. ఎందుకంటే అమరావతిని పోటీలో నిలిపితే గ్రీన్ ఫీల్డ్ నగరంగా దేశంలో కొత్తగా నిర్మిస్తున్న నగరాల జాబితాలో సులువుగా చోటు దక్కించుకునే అవకాశం ఉంటుంది. అలా కాదని విస్తరిస్తున్న నగరం పేరిట బ్రౌన్ సిటీగా విశాఖను పోటీలో పెడితే దేశంలోని మరెన్నో నగరాలు ఇదే కోవలోకి వస్తున్నాయి. దీంతో పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. దీంతో ఇప్పుడు అమరావతా, విశాఖా అన్నది జగన్ సర్కార్ తేల్చుకోవాల్సి ఉంది.


అమరావతిని కొత్త నగరాల ఎంపికలో భాగంగా పోటీలో నిలిపితే వెయ్యికోట్ల గ్రాంట్ దక్కించుకోవడం సులువుకానుంది. ఎందుకంటే కేంద్రం ప్రకటించిన మార్గదర్శకాల్లో భూసేకరణ, మాస్టర్ ప్లాన్, అనుమతులు, జలవనరులు, టెలీ కమ్యూనికేషన్లు, రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ,రైలు, ఆర్థిక వనరుల లభ్యత వంటి విషయాల్లో అమరావతి పాస్ అయినట్లే. ఇంకా గ్యాస్, విద్యుత్ సరఫరా, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ వంటివి చేయాల్సి ఉంది. దీంతో ఇప్పుడు అమరావతిని ఈ రేసులో నిలపడం ద్వారా సులువుగా అర్హత సాధించే అవకాశాలు ఉన్నాయి. ఇవే మార్గదర్శకాల్ని విశాఖకు వర్తింపచేస్తే మాత్రం దేశవ్యాప్తంగా ఉన్న మిగతా నగరాలతో పోలిస్తే పోటీ లో ముందంజగా ఉంటుందా !? దీంతో విశాఖతో పోల్చినా మెరుగైన అవకాశాలు ఉన్న అమరావతిని ప్రమోట్ చేస్తే కొత్త నగరంగా ఎంపికై నిధులు లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న వాదన వినిపిస్తోంది. ఏదేమైనా ముఖ్యమంత్రి నిర్ణయం పైనే ఆధారపడి ఉంది.

## అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు

- ఎమ్మెల్యే ఆర్కే వినూత్న కార్యాచరణ
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా వర్గాలు







**రాజధాని వార్తలు, మంగళగిరి:** సమాజంలో పేద మధ్య తరగతి ప్రజలు వివాహ వేడుకలు ఇంటి వద్దనే రోడ్డుమీద జరుపుకుంటారు. ఆ సమయంలో వర్షానికి, ఎండకు, రోడ్డుపై వాహనాల రాకపోకలతో నానా అవస్థలు పడుతూ ఉండటం చూస్తూ ఉంటాం. అయితే ధనికులు వివాహ వేడుకలు లక్షలు వెచ్చించి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసుకుంటారు. దీంతో వర్షాలకు, ఎండకు, ట్రాఫిక్ వంటి ఇబ్బందులు లేకుండా వివాహ మహోత్సవాలు ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. అయితే పేద మధ్యతరగతి ప్రజలు లక్షల రూపాయలు వెచ్చించి కళ్యాణమండపం తీసుకునే స్తోమత లేకపోవడంతో పెళ్లి వంటి శుభకార్యాలను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇంటి వద్దనే జరుపుకుంటారు. అయితే పేద మధ్య తరగతి ప్రజలు కూడా వివాహం వంటి శుభకార్యాలు జరుపుకునే సమయంలో ఏవిధమైన ఇబ్బందులు, అవస్థలు పడకూడదనే ఉద్దేశంతో ఓ ప్రజాప్రతినిధి వారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టి, వివిధ బలహీన వర్గాల, దళిత ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆ ప్రజాప్రతినిధి, కమ్యూనిటీ హాల్స్ గురించి తెలుసుకుందాం...

మంగళగిరి నగరంలో పేద మధ్యతరగతికి చెందిన దళిత, బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా నివసిస్తూ ఉంటారు. నగరంలో వీధులు ఇరుకుగా ఉంటాయి. దీనికి తోడు రాజధాని ప్రాంతం కావడంతో వీధులలో పెరిగిన జనాభా, వాహనాల రాకపోకలతో నగర ప్రజల జీవనం సంక్లిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజలు వివాహ వంటి శుభ కార్యాలు, సమావేశాలు జరుపుకునేటప్పుడు పేద మధ్య తరగతి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. శుభకార్యాల సమయాల్లో వర్షం, ఎండ, ట్రాఫిక్ వంటి సమస్యలతో వారు పడే బాధలు వర్ణనాతీతం. నగరంలో కల్యాణ మండపాల అద్దెలు లక్షల్లో ఉన్నాయి. లక్షలు అద్దెలు చెల్లించి కళ్యాణ మండపాల్లో పేద మధ్య తరగతి ప్రజలు వివాహ మహోత్సవాలు జరుపుకునే స్తోమతలేక ఇంటి వద్ద రోడ్లపైన జరుపుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. ధనికులు కళ్యాణ మండపాలు తీసుకొని ఇబ్బందులు పడకుండా శుభకార్యాలు ఆనందోత్సవాలతో జరుపుకుంటున్నారు. అయితే దళిత, బలహీన వర్గాల ప్రజలు కూడా వివాహమహోత్సవాల వంటి శుభకార్యాలు ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి భావించి నగరంలోని వివిధ సామాజిక వర్గాల వారికి ప్రభుత్వ స్థలం కేటాయించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.

పాత మంగళగిరి సీతారామ కోవెల సమీపంలో సుమారు ఆరు సెంట్ల స్థలంతో పాటు 50 లక్షల రూపాయలు మంజూరు చేసి గౌడ సామాజిక వర్గీయులకు మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుంది. మార్కెట్ రేట్ ప్రకారం సెంటు సుమారు 12 లక్షల నుండి 15 లక్షల వరకు ఉండే స్థలమును మంజూరు చేయటంతో ఆ సామాజిక వర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాజీవ్ గృహకల్ప రోడ్ లో సుమారు 12 సెంట్లు స్థలము తోపాటు 50 లక్షల రూపాయలు మంజూరు చేసి రజక సామాజిక వర్గీయులకు మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుంది. సెంటు సుమారు 15 లక్షల వరకు ఉండే స్థలం మంజూరు చేయడంతోపాటు నిర్మాణంకు యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడంపై ఆ సామాజిక వర్గ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గౌతమ్ బుద్ధరోడ్డుకు అతి సమీపంలో ఉండే విలువైన 3 సెంట్ల స్థలంతోపాటు 25 లక్షల రూపాయలు మంజూరు చేసి, సగర సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలు నిర్మాణం జరుగుతుంది. సుమారు సెంటు 25 లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆ సామాజికవర్గ నాయకులు అంటున్నారు. ఎంతో విలువైన స్థలాన్ని మంజూరు చేసి, నిధులు మంజూరు చేయించి కమ్యూనిటీ హాలు నిర్మాణం కృషిచేసిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాజీవ్ గృహకల్పలో పద్మశాలి సామాజిక వర్గానికి 8 సెంట్ల స్థలంతోపాటు 50 లక్షల రూపాయలు మంజూరు చేసి పద్మశాలి సామాజిక వర్గానికి మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతోంది.

పట్టణ నడిబొడ్డున ఉన్న బాప్టిస్ట్ పేటలో దళితులకు సుమారు 20 సెంట్లు స్థలంతోపాటు 50 లక్షల రూపాయలు మంజూరు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుంది.

నిడమర్రు రోడ్ లోని దళిత శిబిరంలో దళితులకు 15 సెంట్లు స్థలంతోపాటు 50 లక్షల రూపాయలు మంజూరు చేసి మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుంది.

నగరంలో ఎంతో విలువైన స్థలాలను ఎమ్మెల్యే అర్కే బలహీనవర్గాల ప్రజలకు, దళితుల కమ్యూనిటీ హాల్స్ కు కేటాయించి, నిర్మాణాలకు లక్షల్లో నిధులు మంజూరు చేయటంపై ఇటు బలహీనవర్గాల ప్రజలు, అటు దళితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీసీలు బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు... బ్యాక్ బోన్ లాంటివాళ్ళు అనే తమ నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటలను తూచా తప్పక పాటిస్తూ... దళితులపై ప్రత్యేక ప్రేమను చూపుతూ... తమకు మంగళగిరి నగరంలో ప్రజలు గత ఎన్నికలలో మెజార్టీ ఇవ్వనప్పటికీ పట్టణంలో బలహీనవర్గాల ప్రజల కోసం, దళితుల కోసం ఎమ్మెల్యే ఆర్కే చేస్తున్న కృషిని రాబోయే రోజులలో ముఖ్యమంత్రి ఎలా గౌరవిస్తారో, నగర ప్రజలు ఎలా ఆశీర్వదిస్తారో వేచి చూద్దాం.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి కి ఘనంగా వీడ్కోలు



**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి చతీష్ఘడ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్నఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈమేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో చతీష్ఘడ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామికి ఫుల్ కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా బదిలీపై వెళుతున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి మాట్లాడుతూ లీగల్ ప్రొఫెషన్ అనేది క్లిష్టమైన మరియు పలు సవాళ్ళతో కూడిన వృత్తి అని పేర్కొన్నారు. హార్డు వర్కుకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని యువ న్యాయవాదులంతా గమనించాల్సిన అవసరం ఉందని ఆయన హితవు చేశారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు అందరూ సామాజిక న్యాయం భావాలను పూర్తిగా అర్థం చేసుకోవాల్సిన అసరం ఉందని సూచించారు. గత ఏడాదిన్నర కాలానికి పైగా కోవిడ్ పరిస్థితులు దృష్ట్యా వర్చువల్ విధానంలో కోర్టులు పనిచేస్తూ ప్రజలకు తగిన న్యాయ సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అందుకు కృషి చేస్తున్న సహచర న్యాయమూర్తుల తోపాటు న్యాయవాదులు న్యాయరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి అభినందనలు తెలిపారు.

సమాజంలోని ప్రజలందరిలో న్యాయవ్యవస్థపై అవగాహన కలిగించడం తోపాటు లీగల్ లిటరసీని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఉందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి స్పష్టం చేశారు. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయడం తనకు ఆనందంగా ఉందని ఇందుకు సహకరించిన సహచర న్యాయమూర్తులు సహా అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరాం మాట్లాడుతూ గత ఎనిమిది మాసాలుగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి మెరుగైన రీతిలో పనిచేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించారని కొనియాడారు. వివిధ అంశాల్లో ముఖ్యంగా న్యాయాధికారులను,ప్రభుత్వాన్ని,ప్రభుత్వ అధికారులను అన్ని విధాలా మార్గదర్శనం చేశారని పేర్కొన్నారు.

ఇంకా ఈకార్యక్రమంలో ఎపి హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.జానకీ రామిరెడ్డి,బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గంటా రామారావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,అదనపు అడ్వకేట్ జనరల్,రిజిస్ట్రార్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అమానుల్లా

- **హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ హసానుద్దీన్ అమానుల్లా ప్రమాణ స్వీకారం**




**రాజధాని వార్తలు, అమరావతి:**

అక్టోబరు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఆహసానుద్దీన్ అమానుల్లా చే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి ప్రమాణం చేయించారు. ఈమేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలోని మొదటి కోర్టు హాల్లో పాట్నా హైకోర్టు నుండి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చిన జస్టిస్ ఆహసానుద్దీన్ అమానుల్లా చే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుప్ కుమార్ గోస్వామి ప్రమాణం చేయించారు.

అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈకార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి తోపాటు ఇతర న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరాం,ఎపి హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.జానకీరామి రెడ్డి,బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గంటా రామారావు,పలువురు రిజిస్ట్రార్ లు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని వార్తలు

## పెట్రోల్ ధరలు తగ్గవా ?

దేశంలో పెట్రో ధరల పెంపు కొనసాగుతోంది. వివిధ రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఒక లీటర్ పెట్రోల్ ధర రూ.108 దాటిపోయింది. కరోనా తరువాత అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగాయి. దీనికి తోడు మనం వినియోగించే ఫ్యూయెల్‌లో 80 శాతాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. అయితే ప్రస్తుత పరిస్థితికి క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో పాటు కొంతమేరకు పెట్రోలు వినియోగం కూడా కారణమవుతున్నాయి. మెట్రో నగరాల్లో పెట్రోల్ ధరలు రూ.109కు చేరుకున్నాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు గత సంవత్సరంలో చాలా వరకు పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం క్రూడ్ ఆయిల్ ధరలు 119 శాతం మేర పెరిగాయి. 2020 మే నెలలో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 30.61 డాలర్లుగా ఉండగా.. ఈ ఏడాది మేలో ఇది 66.95 డాలర్లకు పెరిగింది. 2020 ఏప్రిల్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్.. ఒక బ్యారెల్‌కు 19 డాలర్లకు పడిపోయింది. మహమ్మారి కారణంగా వివిధ దేశాల్లో విధించిన లాక్‌డౌన్, ప్రయాణ ఆంక్షలు, ఇతర పరిమితుల వల్ల అప్పట్లో ఇంధన అవసరాలు, డిమాండ్ తగ్గిపోయాయి. కానీ ఈ ఏడాది జూన్ 23 నాటికి బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 75.32 డాలర్ల వరకు పెరిగింది. గత రెండేళ్లలో ఇదే అత్యధిక ధర కావడం గమనార్హం.

గత ఏడాది మార్చిలో ముడిచమురు ధరలు తగ్గినప్పుడు.. వినియోగదారులకు ఆ మేరకు ప్రయోజనాన్ని అందించడానికి బదులుగా కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. ఫలితంగా లీటరు పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకం రూ.19.98 నుంచి రూ.32.90 వరకు.. లీటరు డీజిల్‌పై రూ.15.83 నుంచి రూ.31.80 వరకు పెరిగింది. ఈ పన్నుల పెరుగుదల కూడా ఇంధన ధరలు పెరగడానికి కారణమైంది. ప్రస్తుతం పెట్రోల్ రిటైల్ ధరలో కేంద్ర, రాష్ట్రాల పన్నుల వాటా 55 శాతం. డీజిల్ రిటైల్ ధరలో పన్నుల వాటా 51 శాతంగా ఉన్నాయి. ఈ పన్నులతో పాటు సరకు రవాణా ఛార్జీలు, డీలర్ కమీషన్ కలిపి రిటైల్ ధరలను నిర్ణయిస్తారు. మొత్తం ఇంధన ధరలపై విధించే ట్యాక్స్‌లో కస్టమ్స్ సుంకం, ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే విలువ ఆధారిత పన్ను ఉన్నాయి. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌పై కస్టమ్స్ సుంకం రేట్లు 2.5 శాతంగానే ఉన్నాయి. దీంతోపాటు కస్టమ్ డ్యూటీపై సోషల్ వెల్‌ఫేర్ సర్‌చార్జిని మూడు నుంచి 10 శాతానికి పెంచింది. గత ఐదేళ్లలో పెట్రోల్‌పై కేంద్ర ప్రభుత్వ ఎక్సైజ్ సుంకం వసూళ్లు భారీగా పెరిగాయి. 2014-15లో ఎక్సైజ్ డ్యూటీ ఆదాయం రూ.29,279 కోట్లుగా ఉండగా.. 2019-20 నాటికి ఇది ఏకంగా 167 శాతం పెరిగి రూ.78,230 కోట్లకు చేరుకుంది. గత ఏడాది పన్నుల పెరుగుదల కారణంగా.. 2020-21 ఏప్రిల్ నుంచి జనవరి మధ్య కాలంలో వసూలైన ఎక్సైజ్ డ్యూటీ ఆదాయం రూ.89,575 కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో డీజిల్‌పై వస్తోన్న ఆదాయం కూడా భారీగానే పెరిగింది. 2014-15లో డీజిల్‌పై వసూలైన ఎక్సైజ్ డ్యూటీ విలువ రూ.42,881 కోట్లుగా ఉంది. 2019-20 నాటికి ఎక్సైజ్ సుంకం వసూళ్లు దాదాపు మూడు రెట్లు పెరిగి రూ.1,23,166 కోట్లకు చేరుకోవడం గమనార్హం. 2020-21 ఏప్రిల్ నుంచి జనవరి వరకు ఇది ఏకంగా రూ.2,04,906 కోట్లకు పెరిగింది.

రాష్ట్రాలు సైతం వనరులు, మౌలిక సదుపాయాల కల్పనను పెంచడానికి చమురు ధరలను పెంచాయి. వ్యాట్ వంటి స్థానిక పన్నులు, రాష్ట్రాల్లో సరకు రవాణా ఛార్జీలను బట్టి ఇంధన ధరలు ఉంటాయి. ఈ ట్యాక్స్ రేట్లలో తేడాలు ఉన్నందువల్ల చమురు ధరలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటున్నాయి. చమురు ధరలపై రాష్ట్రాలు కూడా మెరుగైన ఆదాయాన్ని ఆర్జించినట్లు ప్రభుత్వ పెట్రోలియం ప్లానింగ్ అండ్ ఎనాలిసిస్ సెల్ (%ఙూాజ%) డేటా చెబుతోంది. పెట్రోలియం, చమురు, లూబ్రికెంట్‌లపై విధిస్తున్నసేల్స్ ట్యాక్స్, వ్యాట్ ద్వారా రాష్ట్రాల ఖజానాకు వస్తున్న ఆదాయం 46 శాతం పెరిగింది. దీన్ని బట్టి చూస్తే.. పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర, రాష్ట్రాలు ఉమ్మడిగా విధిస్తున్న పన్నులు, సుంకాల వల్ల ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

చమురును జీఎస్‌టీ కిందకు తీసుకువస్తే, ధరలు భారీగా తగ్గుతాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కానీ దీనిపై కేంద్రం కానీ, రాష్ట్రాలు కానీ స్పందించట్లేదు. కరోనా తదనంతర పరిస్థితుల కారణంగా డీలా పడిన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, పడిపోతున్న వృద్ధి రేటును కాపాడుకోవడానికి, టీకాలకు అయ్యే ఖర్చును తగ్గించుకోవడానికి.. ఈ పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఉపయోగపడుతుందని మరికొందరు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఫలితంగా రోజురోజుకీ ఇంధన ధరలు పెరిగిపోతున్నాయి. దీనివల్ల సామాన్యులపై భారం పడుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని పెట్రోల్, డీసెల్ ధరలు క్రమ బద్ధీకరించవలసిన అవసరముంది. ఆ దిశగా అడుగులు త్వరలో వేస్తారని ఓ ఆశ !

# మంత్రి బాలినేని చొరవ.. రోజూ నీళ్లొచ్చేలా మెగా ప్లాన్

- వైఎస్సార్ ఆసరా రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు నీటి సమస్యపై సీఎం జగన్‌కు వివరిస్తున్న మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- నగరవాసుల దశాబ్దాల తాగునీటి సమస్యకు చెక్
- మంత్రి బాలినేని చొరవతో తీరనున్న దాహార్తి
- రూ.409 కోట్లతో మెగా మంచినీటి పథకానికి ప్రతిపాదనలు
- నగరంలో విలీన గ్రామాలకు సైతం తీరనున్న తాగునీటి కష్టాలు
- మంజూరు చేస్తున్నట్లు స్వయంగా ప్రకటించిన సీఎం వైఎస్.జగన్
- **గుక్కెడు నీటి కోసం ఒంగోలు నగర ప్రజలు నానా తంటాలు పడాల్సిందే. నాలుగు రోజులకు ఒకసారి ఇచ్చే మంచినీటి కోసం ఎదురుచూపులే. శివారు కాలనీల్లో మంచినీటి ట్యాంకర్లు వస్తే తప్ప నీరందని దుస్థితి. పట్టణం ఆవిర్భావం నుంచి ఉన్న ఈ సమస్యకు చెక్ పెట్టేలా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చొరవతో మెగా తాగునీటి ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. రూ.409 కోట్లు ఖర్చయ్యే ఈ పథకాన్ని సీఎం జగన్ మంజూరు చేయడంతో నగరవాసుల క'న్నీటి' కష్టాలకు తెరపడనుంది.**



**రాజధాని వార్తలు,** ఒంగోలు: ఒంగోలు నగరంలో మంచినీటి సమస్యకు ఒక పరిష్కారం దొరికింది. జిల్లా కేంద్రం నలుదిశలా విస్తరిస్తోంది. అందుకు తగ్గట్టుగా నీటి అవసరాలూ పెరుగుతున్నాయి. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నగరంలోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించారు. ముందుచూపుతో భారీ రక్షిత మంచినీటి పథకం ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. మెగా మంచినీటి ప్రాజెక్టుకు రంగం సిద్ధం చేశారు. నగర పాలక సంస్థ అధికారులతో మొత్తం రూ.409 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయించారు. రెండు రోజుల క్రితం ఒంగోలుకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందజేశారు. వెంటనే స్పందించిన సీఎం పథకం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో నగర ప్రజల దశాబ్దాల సమస్య తీరనుంది.

**ఇదీ ప్రణాళిక...**

ఈ పథకం పూర్తయితే నాలుగైదు రోజులకు వచ్చే మంచినీటికి ఇక చెక్ పడ్డట్టే. ప్రతి మనిషికి 135 లీటర్ల చొప్పున నగర ప్రజలందరికీ ప్రతిరోజూ రక్షిత మంచినీటిని అందించవచ్చు. ప్రస్తుతం నగరంలో దాదాపు 3 లక్షలకు పైగా జనాభా నివశిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఒంగోలు నగరంలో 2,65,746 మంది ఉన్నారు. నగరంలో విలీనమైన గ్రామాలకు సైతం ఈ ప్రాజెక్టు ద్వారా సంవృద్ధిగా నీటిని సరఫరా చేసేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశారు.

ప్రస్తుతం నగరానికి రామతీర్థం నుంచే సాగర్ నీళ్లు వస్తున్నాయి. నగరంలోని రెండు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులతో పాటు రంగారాయుడు చెరువు నుంచి ప్రస్తుతం తాగునీరు సరఫరా చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న సరఫరా వ్యవస్థకు భిన్నంగా నగరానికి రామతీర్థం నుంచే నీటిని సరఫరా చేయటానికి మాస్టర్ ప్లాన్ వేశారు. అందులో భాగంగా నగరం వరకు నీటిని సరఫరా చేయటానికి మొత్తం రూ.107 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇందుకు పైప్‌లైన్ వ్యవస్థను రూపొందించనున్నారు. రామతీర్థం రిజర్వాయర్‌లో 18 మీటర్ల వ్యాసార్థంతో ఇన్‌టేక్ వెల్‌తో పాటు పంపు హౌస్‌ను నిర్మించనున్నారు. రిజర్వాయర్‌లోనే ఇన్‌టేక్ వెల్ కోసం కాపర్ డ్యాంను నిర్మిస్తారు. అక్కడే సర్వీసు బ్రిడ్జితో పాటు, 150 కిలోవాట్‌ల సామర్థ్యం ఉన్న ఆరు పంప్ సెట్లతో పాటు నీటిని పంపింగ్ చేయటానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయనున్నారు. అక్కడి వరకు దాదాపు రూ.5.50 కోట్ల వరకు వెచ్చించనున్నారు. చీమకుర్తి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఇన్‌టేక్ వెల్ వరకు దాదాపు 16 కిలో మీటర్ల మేర విద్యుత్ లైన్‌ను ప్రత్యేకంగా వేయనున్నారు. డ్యాం వద్ద నుంచి ఇన్‌టేక్ వెల్ వరకు అప్రోచ్ రోడ్డు, 900 కిలో లీటర్ల సామర్థ్యం ఉన్న ఒక ట్యాంకును కూడా ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనల్లో పొందుపరిచారు. అక్కడ నుంచి ఒంగోలు వరకు నీటిని సరఫరా చేయటానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లకు సంబంధించి మొత్తం రూ.107 కోట్ల వరకు ఖర్చు చేయనున్నారు.

**మోడల్‌కు రూ.302 కోట్లు**

నగరంలోని మంచినీటి వ్యవస్థను మొత్తాన్ని రీ మోడల్ చేయటానికి దాదాపు రూ.302 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇంటింటికీ మంచినీరు సరఫరా చేసేందుకు మొత్తం 28 జోన్లుగా విభజించారు. కొత్తగా నగరంలో కలిసిన నగర శివారు గ్రామాలు, విలీన గ్రామాలన్నింటినీ కలుపుకొని ఈ నూతన విధానానికి రూపకల్పన చేశారు. ఈ మెగా మంచినీటి ప్రాజెక్టు కోసం 28 జోన్లలో కొత్తగా 12 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించ తలపెట్టారు. ఒంగోలు నగరం నలుదిశలా వీటిని ఏర్పాటు చేయాలి. ఒక్కో ట్యాంకు 500 కిలో లీటర్ల సామర్థ్యం నుంచి 700 కిలో లీటర్ల సామర్థ్యం వరకు ఉంటాయి. ఇప్పటి వరకు ఉన్న పాత ట్యాంకుల నాణ్యతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని వాటిని వాడాలా, వద్దా అన్న దానిపై కూడా లోతుగా అధ్యయనం చేశారు. భవిష్యత్తులో నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాల్సి వచ్చినా మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోనున్నారు. ప్రస్తుతం ఉన్న మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థ మొత్తం రీ మోడల్ దిశగా ప్రణాళికలు రూపొందించారు.

అమృత్ పథకానికి రూ.70 కోట్లు గ్రాంట్‌గా తెప్పించిన మంత్రి బాలినేని

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన "అమృత్" పథకాన్ని టీడీపీ పాలకులు మధ్యలోనే వదిలేశారు. నిధులు లేవని గుండ్లకమ్మ నుంచి ఏర్పాటు చేసిన పథకం పనులు నిలిచిపోయాయి. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కమీషన్ల కక్కుర్తితో ఈ పథకం మధ్యలోనే నిలిచిపోయింది. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బాలినేని అమృత్ పథకం పూర్తి చేయటానికి ప్రభుత్వం నుంచి రూ.70 కోట్లు గ్రాంట్‌గా తెప్పించారు. దీంతో ఆగిపోయిన పథకం పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ పథకంలో నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించనున్నారు.

**సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు**

అడిగిన వెంటనే ఒంగోలు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు సిద్ధం చేసిన మెగా మంచినీటి పథకాన్ని స్వయంగా సీఎం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించటం ఎంతో సంతోషంగా ఉంది. ఒంగోలు నగర ప్రజలు ఎంతో అదృష్టవంతులు. ఈ పథకంతో నగర రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయి. ఇప్పటి వరకు ప్రజలు మంచినీటి కోసం పడుతున్న కష్టాలు తీరనున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు జీవితాంతం ఒంగోలు నగర ప్రజలతో పాటు రుణపడి ఉంటా.

-బాలినేని శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర మంత్రి

# అమ్మవారికి పట్టువస్త్రాలు

◆ **రాష్ట్ర ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయండి.... దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి వాణిమోహన్.**

**రాజధాని వార్తలు, అమరావతి:**

---



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12వ తేదీ మంగళవారం మూలానక్షత్రం రోజున సరస్వతి దేవి అవతారం లో దర్శనమిస్తున్న కనకదుర్గ అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నరన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లుచేసి సిద్ధంగా ఉండాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. వాణిమోహన్ తెలిపారు. ముఖ్యమంత్రి దుర్గగుడికి విచ్చేసే కార్యక్రమానికి చేయవలసిన ఏర్పాట్లపై దేవాదాయ, పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ వాణిమోహన్ ఆదివారం ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు,నాల్గు గంటల మధ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు ఆలయానికి రానున్నారన్నారు. ఇంద్రకీలాద్రికి చేరుకునే ముఖ్యమంత్రికి, రాష్ట్ర మంత్రులకు,ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు దేవాదాయశాఖ తరపున స్వాగతం పలకడం జరుగుతుందని. అనంతరం ముఖ్యమంత్రిని చిన రాజగోపురం వద్దకు తోడ్కొని వస్తామన్నారు. అక్కడ ఆలయ స్థానాచార్యులు ముఖ్యమంత్రికి పరివేష్టితం నిర్వహిస్తామని అన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు విచ్చేసే ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అంతరాలయంలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అంతరాలయంలో ముఖ్యమంత్రివర్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, అనంతరం వేద ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు అందచేయటం జరుగుతుందని అన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఆలయ వేద పండితులు ముఖ్యమంత్రికి పరివేష్టితం, పూర్ణకుంభస్వాగతం, పూజలు నిర్వహించడం, శేష వస్త్రాలు సమర్పించడం సంబంధించి తదితర కార్యక్రమాలకు ముందుగానే కావలసినవి సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

ఈ సమావేశంలో ఆలయ ఈవో డి భ్రమరాంబ, ఏసిపి హనుమంతరావు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్ర కుమార్, రీజనల్ జాయింట్ కమిషనర్ సాగర్ బాబు, సీత డైరెక్టర్ రామచంద్రరావు, అన్నవరం, పెనుగంచిప్రోలు, ద్వారకాతిరుమల దేవస్థానాల కార్య నిర్వహణాధికారులు త్రినాధ రావు, మూర్తి, సుబ్బారెడ్డి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పద్మవ్యూహంలో ప్రజాస్వామ్యం చిక్కుకు పోయింది



- పిల్లికి చెలగాటం – ఎలకకు ప్రాణ సంకటం ల
- ఇళ్ళస్థలాలు – కట్టుకొనేది ప్రజలు
- సహాయం చేసేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- మధ్యలో ఇళ్ళున్న పెద్దోళ్ళ జోక్యం తో వచ్చేది రాకుండా చేస్తున్నారని బాధ
- మొదలెట్టి ఖర్చు పెట్టుకున్న వారి బాధలు – ఆవేదన, ఆక్రోశం
- వారి తిప్పలు వారు పడి ఏదో ఇళ్ళు కట్టుకోవాలను కుంటే అది కూడా కట్టుకోనివ్వమని అడ్డుకుంటే
- దేవుడా ఎవరికి పోయి చెప్పుకోవాల ఆ బీదవారు....

### మధ్యతరగతి వారి గోల ఇంకొకటి

- అన్ని స్థలాలు బడాబాబులే ఆక్రమిస్తారు... లే అవుట్ లని, అపార్టుమెంటులని 4 సెంట్ల స్థలాలని అమ్ముతారు. డబల్ రిజిస్ట్రేషన్లు, వీళ్ళ దగ్గరున్న ఆ 10, 20 లక్షలు లాక్కొని మూలన కూర్చోపెడతారు...

ఎగువమధ్యతరగతి వారి దగ్గర అపార్టుమెంటులని అంటకడతారు. వందల కోట్లు పెంచి స్థలాలు ప్రభుత్వంలో వేలం పెట్టించి మరీ కొంటారు. విల్లాలని, అపార్టుమెంటులని దోచుకుంటారు.

సంపదంతా కొందరి పెద్దల దగ్గరే ఉంటే ఇంతే.... భూమి దొంగలు పడ్డారు... అన్ని చోట్ల 4 గురు 5 గురే ఉంటారు,.. అందరి సొమ్ము కొందరి పాలంటే ఇదే... ఆ డబ్బులేమి చేయాలో తెలియక పిచ్చి వేషాలు వేస్తుంటారు, పిల్లికి బిచ్చం వేయరు... దానగుణం ఉండదు... ప్రజాప్రయోజనానికి పైసా ఖర్చుపెట్టరు....

లక్షల కోట్లు అప్పులు తెస్తారు... మట్టి ఎత్తిపోసుకొనే పనులు ఆఘమేఘాల మీద మొదలెడతారు,. అడ్వాన్సులతో బెంబేలెత్తిస్తారు... పద్మవ్యూహంలో ప్రజాస్వామ్యం చిక్కుకు పోయింది...మనకు మరో అబ్రహాం లింకను పుట్టే సమయం వచ్చింది..

డాక్టర్ సి. ప్రభాకర రెడ్డి యమ్.యస్ ,
యమ్. సి. హెచ్ ( సిటివియస్ )
గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స నిపుణులు, కర్నూలు. ఆంధ్రప్రదేశ్.

COVID-19
HELPLINE 104

# బలవంతులైతేనే బాలికలకు రక్షణ

**అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా....**

'ఇంటికి దీపం ఇల్లాలు' అన్న మాట మనం అనాదిగా వింటూ వస్తున్నదే. ఆదీపం ఆడపిల్లేగదా.. పాతరోజుల్లో ఆడపిల్ల పుడితే ఇంటికి వెలుగొచ్చిందని సంతోషించేవారట. కాని ప్రస్తుతం ఆ పరిస్థితి ఉందా.? ఇప్పుడైతే ఆడపిల్ల పుట్టుకను అంధకారంగా, భారంగా భావిస్తున్నారు. కడుపులోనే చిదిమేస్తున్నారు. ఒకవేళ పుట్టినా ఏదో ఒక రకంగా వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఇలాంటి దురాగతాలు మనం ఎన్ని చూడడంలేదు. ఆ పసికందులు చేసిన పాపం ఏమిటో అర్థంకాదు. ఒక పక్క స్త్రీని మహాశక్తి అని ఆకాశానికెత్తుతూ, మరోపక్క దారుణంగా హింసిస్తున్న వివక్ష కళ్లకు కడుతూఉంది. ఈ వ్యత్యాసం అంతమైనప్పుడే నాగరిక సమాజానికి సరైన అర్థం చేకూరుతుంది. ఎంతో అభివృద్ధిసాధించామని, శాస్త్రసాంకేతిక రంగాల్లో శరవేగంతో దూసుకుపోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నమనంహాబాలికలహాభద్రత, వారి హక్కుల పరిరక్షణలో ఎక్కడ ఉన్నామో ఆత్మపరిశీలన చేసుకోవాలి. మహిళలు, బాలికల విషయంలో అజ్ఞానకాలం నాటి పరిస్థితులే నేడుకూడా దాదాపుగా రాజ్యమేలుతున్నాయంటే అతిశయోక్తికాదు. ఆడ పిల్లల పట్ల చూపుతున్న వివక్షే దీనికి నిదర్శనం. ఇంటి నుంచి బడికో, బయటికో వెళ్ళిన బాలికహా క్షేమంగా తిరిగొస్తుందన్న నమ్మకంహాలేదు. మార్గమధ్యంలో ఎక్కడ ఏ ప్రమాదం పొంచి ఉందో ఊహించలేని పరిస్థితి. నిర్భయ, అభయ, దిశలాంటి చట్టాలు వచ్చిన తర్వాత కూడా అత్యాచార ఘటనలు లేకుండా ఒక్క రోజైనా గడిచిందిలేదు. గృహ హింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నిషేధ చట్టం... ఈవిధంగా మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు వచ్చాయి. కానీ భద్రతకు, రక్షణకు మాత్రం హామీ లభించడం లేదు. దేశంలో రోజు రోజుకూ మహిళలపైహింస, దౌర్జన్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి.

దేశవ్యాప్తంగా ప్రతినిత్యం జరుగుతున్నదారుణాలే దీనికి నిదర్శనం. ప్రపంచంలో ఏదో ఒకచోట ప్రతి 10 నిమిషాలకు ఒక బాలికహా హింస కారణంగా ప్రాణాలు కోల్పోతోంది. 2019 లో పిల్లలపై1,48,185 అత్యాచార సంఘటనలు చోటుచేసుకున్నాయని, 2020 లో ఒక్క తెలంగాణలోనే బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి 2,074 పోక్సో కేసులు నమోదయ్యాయని ఎన్ సీ ఆర్ బీ వెల్లడించింది.హా దేశంలో మహిళలు, అమ్మాయిలకు రక్షణ లేని పరిస్థితి 2019 కంటే 2020 లో మరికాస్త పెరిగింది. దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సగటున 77 అత్యాచార కేసులు, 80 హత్యలు నమోదవుతున్నాయని కూడా నివేదిక స్పష్టం చేసింది. ఏడున్నర దశాబ్దుల స్వతంత్ర భారతంలో మనమింకా మహిళలు, పిల్లల హక్కులు, రక్షణ గురించి, హత్యలు, అత్యాచారాల లెక్కల గురించి మాట్లాడుకునే స్థితిలోనే ఉన్నాం.

ఈ నాటికీ ఆడ పిల్లలంటే చులకన భావం, వివక్ష కొనసాగుతోంది. ఆడా మగా అసమానతలున్నాయి. మహిళనుమనిషిగా కూడా చూడని కుసంస్కారంఉంది. వారి హక్కుల నిరాకరణ ఉంది. లైంగిక వేధింపులున్నాయి. గృహ హింస ఉంది. అమ్మాయిలు, అబ్బాయిల్ని సమానంగా చూడాలన్న ఇంగితంలేదు. ఏవరైనా ఒకటే కదా అన్నజ్ఞానం లేదు. అన్ని రంగాల్లో అమ్మాయిలకు రక్షణ లేని పరిస్థితి సర్వత్రా నెలకొనిఉంది. ఇటువంటి పరిస్థితిలో లోపం ఎక్కడుందో ఆత్మావలోకనం చేసుకోవాల్సిన అవసరముంది.

ఈనేపథ్యంలోనే మనం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. బాలికల హక్కులు, మానవ హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా, ప్ర పంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రపంచానికి తెలియజేయడంతో పాటూ బాలికలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకోవాలని డిసెంబర్ 19 – 2011న ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసింది. కౌమార దశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలు, హింసలను అంతం చేయాలని హింసను ఎదుర్కోవడమే కాకుండా , దాన్ని పూర్తిగా రూపు మాపడానికి ఆడపిల్లలు తమ శక్తి సామర్థ్యాలను గుర్తించడం, సాధికారత ప్రాముఖ్యతను తెలుసుకొని తమ హక్కుల్ని దక్కించుకునేలా చేయడం ప్రధాన ఉద్దేశ్యం.హా హా హా కిశోర బాలిక మహిళగా రూపింతరం చెందే కీలక దశ కౌమార దశ. వర్తమానంలోనే కాదు భవిష్యత్తులోనూ సాధికారత దిశలో నడవడానికి తనకు అవగాహన, చైతన్యం అవసరం. అందుకే ఐక్యరాజ్య సమితి కొన్ని కార్యక్రమాలను రూపొందించింది.

ప్రపంచ వ్యాప్తంగా బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హింస, ఆధిపత్యంహాలాంటి వివిధ రకాల దుర్మార్గాలు పెచ్చరిల్లుతున్నాయి. ఈ ధోరణి సమాజాభివృద్ధికి, మహిళా సాధికారతకు అవరోధం కలిగిస్తోంది. అందుకే బాల్యవివాహాలను నిరోధిం చి, హింస నుండి రక్షించడానికి కుటుంబం, బంధుమి త్రులు, సమాజం అంతా సన్నద్ధం కావాలి.

కిశోర బాలికలను స్వీయ శక్తివంతులుగా తీర్చిదిద్దడానికి పూనిక వహించాలి. వారిపై జరిగే హింసను అంతం చేయడానికి, వారిని సాధికారత వైపు నడిపింపజేయడానికి ప్రభుత్వం, పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు ఏకం కావాలి. కలిసి కట్టుగా ప్రణాళికా బద్ధంగా నిబద్ధతతో, అన్నిటికీ మించి చిత్తశుద్ధితో కృషిచేయాలి. కిశోరహా బాలికలకు సాంకేతిక, వృత్తివిద్యా అవకాశాలు కల్పించాలి. తగినశిక్షణ ఇవ్వాలి. తమ జీవితాన్ని తాము తీర్చి దిద్దుకుని నడుచుకునేందుకు నాణ్యమైన విద్య, వృత్తినైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, జీవన సత్యాలు, సామాజిక, ఆర్థిక, ఆరోగ్య అంశాలపై అవగాహన పెంపొందించాలి. నేటి ఆడపిల్లలకు తప్పనిసరిగా అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటులో ఉంచాలి. సామాజిక, రాజకీయ పరిస్థితులపై అవగాహన కల్పించాలి. అన్నిటికీ మించి పురుష దృక్పథంలో మార్పురావాలి. అత్యధిక కుటుంబాల్లో వేళ్ళూనుకుపోయి ఉన్నపురుషాధిక్య భావన అంతరించాలి.

ఏవిధంగానూ, ఏరూపంలోనూ' ఆడపిల్ల' అన్న చులకన భావన అంకురించని విధంగా పిల్లల పెంపకం ఉండాలి. 'ఎవరికైనా ఒకరుగాని, ఇద్దరుగాని అమ్మాయిలు ఉండి, వారిని కంటికి రెప్పలా కాపాడుతూ, వారిపైమగ పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అందరినీ సమానంగా పెంచి పోషిస్తారో వారికి దైవం స్వర్గం ప్రసాదిస్తాడు'. అన్న ముహమ్మద్ ప్రవక్త(స) మాటను మననం చేసుకో గలిగితే ఆడపిల్లల పట్ల వివక్ష అంతమవుతుంది. అప్పుడే హింసా దౌర్జన్యాలు సమసిపోతాయి. ఆడపిల్లలతో కళకళలాడే ఇల్లు స్వర్గవనంలా రూపుదిద్దుకుంటుంది. చట్టాలు మాత్రమే సర్వరోగ నివారిణికాదు. చట్టాల భయంతోపాటు, దైవ భయం కూడా ఉండాలి. అప్పుడే మానవ సమాజంలో నైతిక విలువలు పాదుకుంటాయి. వివక్ష అంతమవుతుంది.హాబాలికల హక్కులు పరిరక్షించబడతాయి. ఏమంటారు.?



-యండి.ఉస్మాన్ ఖాన్, సీనియర్ జర్నలిస్టు

Reachout to Over 2 Lakh readers via Rajadhani Vartalu,
Ph: 9440662699
rajadhanivartalu@gmail.com, www.rajadhanivartalu.com

# బొగ్గు సంక్షోభం ప్రభావం

- విద్యుత్‌ను పొదుపుగా వాడండి
- రాష్ట్రంపైనా దేశ బొగ్గు సంక్షోభం ప్రభావం
- సాయమందించాలని ఇప్పటికే ప్రధానికి సీఎం లేఖ రాశారు
- దేశవ్యాప్తంగా ఇబ్బందుల్లో థర్మల్ విద్యుత్ కేంద్రాలు
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం, కొనుగోలు వ్యయం
- పీక్ అవర్స్‌లో విద్యుత్ వినియోగం తగ్గించక తప్పదు
- వినియోగదారులకు రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్ విజ్ఞప్తి

**రాజధాని వార్తలు,** అమరావతి: దేశంలో బొగ్గు సంక్షోభం నెలకొన్న కారణంగా మన రాష్ట్రంపైన కూడా ఆ ప్రభావం తీవ్రంగా ఉండే ప్రమాదముందని రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్ తెలిపారు. ఈ విపత్కర పరిస్థితిలో విద్యుత్ సంస్థలకు సహకరించాల్సిందిగా వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రతి వినియోగదారుడు విద్యుత్ పొదుపుపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పీక్ అవర్స్‌గా పిలుచుకునే ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, రాత్రి 6 గంటల నుంచి 10 గంటల వరకు ఏసీల వంటి పరికరాల వాడకం తగ్గించుకోవాలన్నారు. ఈ మేరకు విజయవాడలో శనివారం శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు.

**కేంద్రం సహకారమందించాలి..**

బొగ్గు కొరత సంక్షోభాన్ని అధిగమించేందుకు తగిన సహకారం అందించాలని ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం జగన్ ఇప్పటికే లేఖ రాశారు. ఆ లేఖలో రాష్ట్రంలో 2,300 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్లు పనిచేయడం లేదని తెలిపారు. వాటికి ఓఎన్జీసీ, రిలయెన్స్ నుంచి గ్యాస్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్రాన్ని సీఎం కోరారు. అలాగే బొగ్గు కొనుగోలు ధరలు, విద్యుత్ మార్కెట్ ధరలు విపరీతంగా పెరిగినందున రాష్ట్ర విద్యుత్ సంస్థలు బొగ్గు కొనుగోలు చేయడానికి రుణాలు మంజూరు చేసేలా బ్యాంకులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

**పడిపోయిన జెన్‌కో ఉత్పత్తి..**

కోవిడ్ తర్వాత విద్యుత్ వినియోగం 2019తో పోలిస్తే 2021లో దేశవ్యాప్తంగా 18 శాతం, ఏపీలో 20 శాతం పెరిగింది. ఒకవేళ



కోవిడ్ లేకపోతే జరిగే వినియోగం కంటే ఇది 8 శాతం ఎక్కువ. రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకి వినియోగిస్తున్న 190 మిలియన్ యూనిట్లలో 80 మి.యూనిట్ల విద్యుత్ ఏపీ జెన్‌కో ద్వారా అందుతోంది. ప్రస్తుతం జెన్‌కో ఉత్పత్తి 50 శాతం (40 మి.యూ)కి పడిపోయింది. కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి రోజుకు 40 మి.యూ విద్యుత్ ఉత్పత్తి అవ్వాల్సి ఉండగా అందులో 75 శాతం (30 మి.యూ) మించి ఉత్పత్తి అవ్వట్లేదు. జల విద్యుత్ ఉత్పత్తి 25 మిలియన్ యూనిట్ల వరకే చేయగలం. రోజుకి 15 మి.యూ సౌర విద్యుత్ వస్తోంది. 30 మి.యూ పవన విద్యుత్ ఉత్పత్తి అవ్వాల్సి ఉండగా.. కేవలం 5 నుంచి 10 మి.యూనిట్లకే పరిమితమవుతోంది.

**బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరిగాయి..**

రాష్ట్రంలో 40 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తుండగా ఈ నెల 8 నుంచి యూనిట్ సగటు ధర రూ.15కు పెరిగింది. ఇండోనేషియా నుంచి సరఫరా అయ్యే బొగ్గు ఏప్రిల్‌లో టన్ను 86.68 డాలర్లుండగా ఇప్పుడు 162 డాలర్లు అయ్యింది. మనరాష్ట్రంలో ఉన్న 5 వేల మెగావాట్ల థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయి. జెన్‌కో ప్లాంట్లకి రోజుకు 70,000 టన్నుల బొగ్గు అవసరం. గత నెలలో 24,000 టన్నులు మాత్రమే బొగ్గు అందుబాటులో ఉంది. కేంద్రాన్ని కోరాక అది ప్రస్తుతం రోజుకు 40,000 టన్నులకు చేరింది.

**20 బొగ్గు ర్యాక్స్ కేటాయించాలని విజ్ఞప్తి చేశాం..**

బొగ్గు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏటా అక్టోబర్ నుంచి జనవరి వరకు రాబోయే వేసవి కోసం నిల్వలు పెంచుతాయి. ఈ నేపథ్యంలో 2022 కోసం రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు 20 బొగ్గు ర్యాక్స్ కేటాయించాల్సిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేశాం. అలాగే దేశంలో విద్యుత్ ఉత్పత్తి ఒప్పందాలు, బొగ్గు సరఫరా ఒప్పందాలు లేని కారణంగా విద్యుత్ ఉత్పత్తి నిలిపేసిన కొన్ని ప్లాంట్లలో వెంటనే తాత్కాలికంగా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని అభ్యర్థించాం. విద్యుత్ సంస్థలను ఆదుకోవడానికి గత రెండేళ్లలో ప్రభుత్వం చేయగలిగినంత సహాయం చేసింది. దాదాపు రూ.34,340 కోట్ల ఆర్థిక సహాయం చేసి ఆదుకుంది.

కృష్ణపట్నం విద్యుత్ ప్లాంటుకే రూ.9,165 కోట్లు చెల్లించింది. మార్చి 2019 నాటికి రూ.27,239 కోట్లు ఉన్న విద్యుత్ సంస్థల మొత్తం నష్టాన్ని మార్చి 2021 నాటికి రూ.27,552 కోట్ల వద్దనే నిలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ నాటికి చెల్లించాల్సిన విద్యుత్ సబ్సిడీని ప్రభుత్వం చెల్లించేసింది. బొగ్గు కొరత సంక్షోభం ప్రభావం విద్యుత్ రంగంపై తాత్కాలికమేనని భావిస్తున్నాం. అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు కృషి చేస్తాయి.

## వైఎస్ జగన్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి: తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లేఖ రాశారు. వైఎస్ జగన్ సొంత జిల్లా కడపలోని విమానాశ్రయానికి పూర్వ వైభవాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ చంద్రబాబు ఈ లేఖను రాశారు. కడప నుంచి ఇతర ప్రాంతాలకు విమాన సర్వీసులు పునరుద్ధరించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఉడాన్ పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కడప నుంచి విమాన సర్వీసులు అందుబాటులో లేకపోవడం వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు పడుతున్నారని చంద్రబాబు చెప్పారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి విమాన సర్వీసులు అత్యవసరమని గుర్తు చేశారు. కడప ఎయిర్ పోర్ట్‌లో విమానాలు నిలిచిపోవడం, రోజువారీ కార్యకలాపాలు స్తంభించిపోవడం వల్ల పెట్టుబడిదారులు పరిశ్రమలను నెలకొల్పడానికి ముందుకు రాలేరని చంద్రబాబు చెప్పారు.

## దసరాకు ప్రత్యేక రైళ్లు.. వివరాలు ఇవే..

**రాజధాని వార్తలు:** తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): రద్దీ మార్గాల్లో ఈస్ట్ కోస్ట్ రైల్వే పలు ప్రత్యేక పూజా స్పెషల్ రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి తెలిపారు. విశాఖపట్నం–సికింద్రాబాద్(08579) వీక్లీ అక్టోబర్ 13, 20, 27 తేదీల్లో విశాఖపట్నంలో రాత్రి 7కు బయలుదేరి, మరుసటిరోజు ఉదయం 7గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో(08580) సికింద్రాబాద్‌లో అక్టోబర్ 14, 21, 28 తేదీల్లో రాత్రి 7.40కు బయలుదేరి.. మరుసటిరోజు ఉదయం 6.40 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

విశాఖపట్నం–తిరుపతి(08583) వీక్లీ విశాఖపట్నంలో అక్టోబర్ 18, 25, నవంబర్ ఒకటి తేదీల్లో రాత్రి 7.15 బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో(08584) తిరుపతిలో అక్టోబర్ 19, 26, నవంబర్ 2 తేదీల్లో రాత్రి 9.55 బయలుదేరి, మరుసటిరోజు ఉదయం 10.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖపట్నం–సికింద్రాబాద్(08585) స్పెషల్ విశాఖపట్నంలో అక్టోబర్ 19, 26, నవంబర్ 2 తేదీల్లో సాయంత్రం 5.35 బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో(08586) సికింద్రాబాద్‌లో అక్టోబర్ 20, 27, నవంబరు 3 తేదీల్లో రాత్రి 9.05 గంటలకు బయలుదేరుతుంది.

Reachout to 2 Lakh readers
via Rajadhani Vartalu
Call us : 9440662699

## ఈ ఆఫర్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు

**రాజధాని వార్తలు:** ఈ కామర్స్ సంస్థలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు వరుస బంపర్ ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ సందర్భంగా అమెజాన్ పలు ల్యాప్‌ట్యాప్స్‌పై భారీ డిస్కౌంట్‌లను అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు.

**ఏసర్ నైట్రో 5:** 15.6 అంగుళా 144హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో హెచ్‌డీ క్వాలిటీ డిస్ ప్లే 11జనరేషన్ మోడల్ ఇంటెల్ కోర్ ఐ5 – 11400 హెచ్ ప్రాసెసర్, 8జీబీ ర్యామ్..32 ఎక్స్‌పాండబుల్, 4జీబీ జీడీడీఆర్6 వీ ర్యామ్‌తో ఎన్విడియా జిఫోర్స్ ఆర్టీఎక్స్ 3050, 256జీబీ పీసీఐఈ జెన్3 ఎన్వీఎంఈ ఎస్ఎస్‌డీ, 1 టెరాబైట్ 2.5 అంగుళాల ఆర్పీఎం హెచ్‌డీడీతో అందుబాటులోకి వచ్చింది. మార్కెట్‌లో దీని ధర రూ.లక్ష ఉండగా సేల్ లో రూ.69,990కే లభిస్తుంది.

**విక్టస్ బై హెచ్‌పీ:**16.1 అంగుళా ఫుల్ హెచ్‌డీ క్వాలిటీతో మైక్రో ఎడ్జ్ స్క్రీన్ బ్రైట్ 250నిట్స్‌తో వస్తుంది. 5జనరేషన్ ఏఎండీ రైజెన్ 55600హెచ్ ప్రాసెసర్, 8జీబీ ర్యామ్, నివిడియా జీఈఫోర్స్ జీటీఎక్స్ 1650 గ్రాఫిక్స్ కార్డ్, 512జీబీ ఎస్ఎస్‌డీ స్టోరేజ్‌తో మార్కెట్‌లో లభ్యం అవుతుండగా..ఈ ధర రూ.76,020 ఉంది.ఈ ఫెస్టివల్ సేల్‌లో రూ.61,990కే సొంతం చేసుకోవచ్చు.

**ఆసుస్ వివోబుక్ 14(2021):**అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ లో ఆసుస్ వివోబుక్ 14 (2021 మోడల్) రూ.41,990కే లభిస్తుంది. 11జనరేషన్‌తో ఇంటెల్ కోర్ ఐ3–1115జీ4 ప్రాసెసర్, 8జీబీ డీడీఆర్4 ర్యామ్‌తో..256జీబీ ఎం.2 ఎన్‌వీఎంఈ పీసీఐఈ ఎస్ఎస్‌డీ ఫీచర్లు ఉన్నాయి. 2.5 అంగుళాలున్న ఈ వివోబుక్ ప్రస్తుతానికి విండోస్10లో పనిచేస్తుంది.విండోస్ 11కి అప్ గ్రేడ్ చేసుకునే సౌకర్యం ఉందని ఆసుస్ వివోబుక్ ప్రతినిధులు తెలిపారు.

**లెనోవో ఐడియాపా స్లిమ్5:** 300నిట్స్ బ్రైట్ నెస్‌తో 15.6 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్యానల్‌ను అందిస్తుంది. 11జెనరేషన్ ఇంటెల్ టైగర్ లేక్ కోర్ ఐ5–1135జీ7 ప్రాసెసర్, 16జీబీ ర్యామ్, 512జీబీ ఎస్ఎస్‌డీ ఫీచర్లు ఉండగా...విండోస్10కి సపోర్ట్ చేస్తుంది. ఉచితంగా విండోస్11కి అప్‌గ్రేడ్ అవ్వొచ్చు.ఇంటెల్ ఐరిస్ ఎక్స్‌ఈ గ్రాఫిక్స్ ఉన్న ఈ లెనోవో ఐడియాపాడ్ స్లిమ్5 ధర రూ.62,990గా ఉంది.

## బ్లాక్ పెప్పర్ వాటర్ ప్రతి ఉదయం తాగారంటే.. నెలరోజుల్లోనే..

**రాజధాని వార్తలు, డెస్క్:** మాటిమాటికీ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయంటే మీ ఇమ్యూనిటీ సిస్టం బలహీనంగా ఉన్నట్టే! దీనికి పరిష్కారం మీ వంటగదిలోనే ఉంది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గ్లాసు గోరువెచ్చని నీళ్లలో చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి రోజూ తాగితే చాలు! ఈ పెప్పర్ వాటర్‌ని కనీసం ఒక నెలపాటు తాగడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డా. పూజా కోహ్లీ చెబుతున్నారు. ఆ ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందామా.

**రోగనిరోధకతను పెంచుతుంది**

సులభ మార్గంలో రోగనిరోధకతను పెంచడంలో బ్లాక్ పెప్పర్ వాటర్ బెస్ట్. ఇది శరీర కణాలను పోషించి, వాటి నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్ నుంచి, సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది కూడా.

**సహజ మార్గాల్లో హానికారక వ్యర్థాలను బయటికి పంపేందుకు..**

గట్ (పేగుల) హెల్త్ పైనే మన పూర్తి శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మిరియాలు కలిపిన వేడి నీరు శరీరంలోని వ్యర్థాలను, రసాయనాలను పూర్తిగా బయటకు పంపివేస్తుంది. ఫలితంగా జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, కడుపులోని పేగు సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

దీనివల్ల వనకూరే మరొక ముఖ్యమైన ప్రయోజనం ఏంటంటే.. బరువును అదుపులో ఉంచుతుంది. మన పూర్వికుల కాలం నుంచి నేటివరకు కూడా ఉదయం పొరకడుపున చిటికెడు నల్లమిరియాల పొడి కలిపిన నీరు తాగే అలవాటు ఆచారంగా పాటిస్తున్నారు. దీని వెనుక ఆరోగ్య ప్రయోజనాలు బోలెడున్నాయి కాబట్టే. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా అధిక క్యాలరీలు ఖర్చు అయ్యేలా ప్రేరేపిస్తుంది. తరచుగా ఈ నీళ్లు తాగడం వల్ల కేవలం ఒక నెలరోజుల్లోనే మీ శరీర బరువులో వచ్చే మార్పును స్పష్టంగా తెలియజేస్తుంది.

**తేమగా ఉంచుతుంది**

వేడి నీరు, నల్ల మిరియాల పొడి మిశ్రమం గట్ హెల్త్‌కు ఎంతో మేలు చేస్తుంది. ఇది చర్మ కణాల పోషణకు తోడ్పడటం ద్వారా ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుంది. చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేయడమేకాకుండా, రోజు మొత్తం యాక్టివ్ గా ఉండేందుకు ఉపకరిస్తుంది.

**మలబద్ధకం నివారణకు దివ్యౌషధమే**

దీర్ఘకాలికంగా మలబద్ధకంతో బాధపడేవారు ఈ నీటిని ప్రతిరోజూ తప్పనిసరిగా తాగాలి. ఇది మీ ప్రేగు కదలికలను మెరుగుపరచి, ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు దారితీసేలా చేస్తుంది. క్రమంగా మీ సమస్య తగ్గుముఖం పట్టి, శరీరం నుండి వ్యర్థాలను తొలగించి, కడుపును తేలిక పరుస్తుంది.

**శక్తి నిస్తుంది:** మీరు పెప్పర్ వాటర్ ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తాగడం వల్ల జీవక్రియ బలం పుంజుకుని మీ శక్తి రెంట్టింపయ్యేటట్లు చేస్తుంది. అంతేకాకుండా మీ శరీరాన్ని డిటాక్స్‌ఫై చేసి, చర్మం ప్రకాశవంతంగా మెరుస్తుంది.

## భారతీయ జనతా పార్టీ కి అవకాశం కల్పించాలని...

అప్పులపాలై పోయిన రాష్ట్ర ప్రభుత్వం వనరులను సమీకరించే కార్యక్రమం లో భాగంగా ఆర్థిక నేరాలలో ఆరి తేరిన వారి సలహాలు , సూచనలు మేరకు కొత్త విధానానికి తెరలేపిన రాష్ట్ర ప్రభుత్వం. ఇప్పటిదాకా ప్రభుత్వ వ్యవస్థను భ్రష్టు పట్టించిన రాష్ట్రప్రభుత్వం, ఇకమీదట ప్రైవేట్ వ్యవస్థలను భ్రష్టు పట్టించే కార్యక్రమం మొదలు పెట్టింది. ఇప్పటికే కోవిడ్ వల్ల సినిమా హాల్ నిర్వహణ ఆర్థికంగా చాలా కష్టాల్లో కూరుకుపోయిన వ్యవస్థ మీద ప్రభుత్వం తీసుకు వస్తున్న కొత్త విధానం వల్ల మరింత దిగజారిపోయే స్థితి ఏర్పడుతుందని థియేటర్ యజమానులు భయపడుతున్నారు.

ఇక ఆంధ్ర ప్రదేశ్ లో సినిమాహాళ్లు నిర్వహణ ఇక ప్రభుత్వం తీసుకోనుంది, టికెట్ బుకింగ్ మొత్తం ప్రభుత్వం వద్ద ఉంటాయి, నెల నెలా ఎవరివాట వారికి ఇస్తుంది అప్పటివరకు ఆ డబ్బులు ప్రభుత్వం వద్దే ఉంటాయి..... అనేది ఇప్పటి వరకు అందిన సమాచారం బట్టి తెలుస్తోంది, పూర్తి నియమ నిబంధనలు తెలియాల్సి ఉంది.

ఇటువంటి వ్యవస్థలను భ్రష్టు పట్టించే కార్యక్రమాలు జరక్కుండా ఉండాలంటే, నీతికి నిజాయితీకి మారుపేరు అయినటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికే అవకాశం కల్పించాలని ప్రజలను కోరుకుంటున్నాం.

–డాక్టర్ కాసపు సత్యనారాయణ, అడ్వకేట్

## ఉల్లి విక్రయాలకు తొలగిన అడ్డంకి

- మార్కెట్ యార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- దిగివచ్చిన కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు.. ఈ-నామ్‌కు ఆమోదం
- రేపటి నుంచి ఉల్లి సహా అన్ని రకాల పంటల క్రయవిక్రయాలు

**రాజధాని వార్తలు,** కర్నూలు (అగ్రికల్చర్): కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి క్రయవిక్రయాల్లో గత నెల 17 నుంచి నెలకొన్న అనిశ్చితి తొలగిపోయింది. యార్డులో నెలకొన్న సమస్యలు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చొరవతో పరిష్కారమయ్యాయి. మార్కెట్‌కు ఉల్లిగడ్డలు తెప్పించేందుకు, ఈ–నామ్ అమలుకు కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు అంగీకరించారు. దీంతో ఈ నెల 11 నుంచి కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి సహా అన్ని రకాల పంటల కొనుగోళ్లు యథావిధిగా కొనసాగుతాయి. కొత్తగా మినుములు, కొర్రలను కూడా కొనుగోలు చేసే సదుపాయాన్ని మార్కెట్ కమిటీ కల్పించింది. శనివారం ఉదయం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులతో సమావేశమయ్యారు.

ఉల్లి క్రయవిక్రయాల్లో మరింత పారదర్శకతను పెంపొందించేందుకు, వ్యాపారుల మధ్య పోటీ ఉండటం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం ఉల్లికి కూడా ఈ–నామ్ అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు విధిగా కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. సహకరించకపోతే కొత్త కమీషన్ ఏజెంట్లు, కొత్త వ్యాపారులను రంగంలోకి దింపి ఉల్లి సహా అన్ని పంటలను ఈ–నామ్‌లో కొనుగోలు చేసే ఏర్పాట్లు చేస్తామని తేల్చి చెప్పారు. దీంతో దిగివచ్చిన కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు ఈ నెల 11 నుంచి తాము కూడా ఈ–నామ్‌లో కొంటామని సంసిద్ధత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీధర్‌రెడ్డి, కమీషన్ ఏజెంట్ల సంఘం నేతలు కట్టా శేఖర్, శ్రీనివాసరెడ్డి, జూటూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల ఎంపిపి !?

- ఎమ్మెల్యే ఆర్కే ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ముస్లిం మైనార్టీ బిసి మహిళ షేక్ జబీన్ దుగ్గిరాల ఎంపిపి అయి తీరుతుంది.
- దుగ్గిరాల ఎంపిపి విషయంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి.
- ఆర్కే ప్రజా తీర్పును గౌరవించాలి
- ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే వ్యవహరించటం శోచనీయం.

–టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు

**రాజధాని వార్తలు, మంగళగిరి:** మంగళగిరి నియోజకవర్గంలో రొక రొక ముస్లింలకు రాజకీయంగా కీలకమైన దుగ్గిరాల మండల పరిషత్ అధ్యక్షురాలుగా అవకాశం వస్తే, అన్ని అర్హతలు ఉండి ముస్లిం మహిళ ను ఎంపిపి కాకుండా అడ్డుకోవటం దుర్మార్గం. ఎమ్మెల్యే ఆర్కే ఎన్ని కుతంత్రాలు చేసిన షేక్ జబీన్ దుగ్గిరాల ఎంపిపి అయి తీరుతుంది. నీతి, నిజాయితీ , ధర్మం, న్యాయం అంటూ చెప్పుకోవటం కాదు ... అమలు పరచాలి.. నియోజకవర్గ ప్రజలను ఆర్కే ఎంతో కాలం మభ్య పెట్టాలేరు.

మంగళగిరి నియోజకవర్గ ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారు. అధిపత్య, నియంతృత్వ పోకడాలు, నటన, మభ్యపెట్టడం, మోసం ఎక్కువ కాలం చెల్లుబాటు కావు.

## మరో సంచలనానికి సిద్ధమైన ఓలా....!

మొబిలిటీ కంపెనీ ఓలా మరో సంచలనానికి తెర తీయనుంది. ఉపగ్రహచిత్రాలు, విజువల్ ఫీడ్స్, సహాయంతో 'లివింగ్ మ్యాప్స్'ను అభివృద్ధి చేయడానికి ఓలా సన్నద్ధమైంది. అందుకు సంబంధించిన ప్రయత్నాలను ఓలా ముమ్మరం చేసింది. తాజాగా జియోస్పేషియల్ సర్వీసుల ప్రొవైడర్ జియోస్పోక్‌ను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందం ప్రకారం నెక్ట్స్ జనరేషన్ లోకేషన్ సాంకేతికతను ఓలా రూపొందించనుంది. ఈ సాంకేతికతతో రియల్ టైం, త్రీ డైమన్షనల్, వెక్టర్ మ్యాప్స్‌ను రూపొందించనుంది.

**మరింత వేగవంతం..!**

వ్యక్తిగత వాహనాలలో మొబిలిటీని యాక్సెస్ చేయగల, స్థిరమైన, వ్యక్తిగతీకరించిన , సౌకర్యవంతంగా ఉండే లోకేషన్ టెక్నాలజీలను మరింత వేగవంతంగా అభివృద్ధి చేయడం కోసం జియోస్పోక్ ఓలాలో చేరినట్లు తెలుస్తోంది. ఓలా, జియోస్పోక్ కంపెనీలు సంయుక్తంగా తెచ్చే లోకేషన్ టెక్నాలజీ సహాయంతో ప్రజల రవాణాకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తోంది. లోకేషన్, జియోస్పేషియల్ టెక్నాలజీలు, అలాగే శాటిలైట్ ఇమేజరీలో రియల్ టైమ్ మ్యాప్స్‌గా 3 డి, హెచ్‌డి, వెక్టర్ మ్యాప్‌ల సహాయంతో రవాణా రంగంలో భారీ మార్పులను తేనుంది.

**డ్రోన్ మొబిలిటీకి ఎంతో ఉపయోగం..!**

బహుళ–మోడల్ రవాణా కోసం జియోస్పేషియల్ ఇంటెలిజెన్స్ కచ్చితంగా అవసరమని ఓలా వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ అభిప్రాయపడ్డారు. ఈ లోకేషన్ టెక్నాలజీ సహాయంతో త్రీ డైమెన్షనల్ మ్యాప్స్‌ను రూపొందించడంతో డ్రోన్ వంటి ఏరియల్ మొబిలిటీ మోడల్స్‌కు ఎంతగానో ఉపయోగపడనుంది

Rajadhanivartalu.com

# RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

## EDUCATION

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

## VENDORS

- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

## HOSPITALS

- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యంఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

## INSTITUTIONS

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వేలియన్స్ కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

## CHARITABLE

- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters Call Ram 9182147451

## పెళ్లి పందిరి

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్
అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

NANI SWEETS
MANGALAGIRI
8374220220
9989229799

AYYOOB BIRYANI HOUSE, Ibrahimpatnam 9502727306

vitap.ac.in
admission@vitap.ac.in
0863-2370444

# విద్య పర్యాటకం సాంస్కృతికం వ్యాపారం

srmap.edu.in
admissions@srmap.edu.in
800-599-2233

## రెండింతలు పెరిగిన ఇళ్ల విక్రయాలు

- అధికమైన ఆఫీస్ స్పేస్ లీజింగ్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన నగరాల్లో ఇళ్ల విక్రయాలు జూలై-సెప్టెంబర్‌లో 32,358 యూనిట్లు నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 14,415 యూనిట్లు మాత్రమే. ప్రాపర్టీ కన్సల్టెంట్ జేఎల్ఎల్ ఇండియా ప్రకారం.. హైదరాబాద్ సహా ఏడు నగరాల్లో డిమాండ్ తిరిగి పుంజుకుంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమ్ముడైన ఇళ్ల సంఖ్య 19,635 యూనిట్లు.

**హైదరాబాద్‌లో ఇలా**

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జూలై-సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో విక్రయాలు 2,122 నుంచి 4,418 యూనిట్లకు ఎగబాకాయి. ఇక సెప్టెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల కాలంలో ఏడు ప్రధాన నగరాల్లో 77,576 ఇళ్లు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో ఇది 52,619 యూనిట్లుగా ఉంది. క్యూ2తో పోలిస్తే క్యూ3లో అమ్మకం కాని ఇళ్లు స్థిరంగా 4.78 లక్షల యూనిట్ల స్థాయిలో ఉన్నాయి.

**నైట్ ఫ్రాంక్ ఇండియా ప్రకారం..**

ఎనమిది ప్రధాన నగరాల్లో గత త్రైమాసికంలో ఇళ్ల అమ్మకాలు కోవిడ్ ముందస్తు స్థాయికి చేరాయని ప్రాపర్టీ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా చెబుతోంది. 64,010 యూనిట్లు విక్రయం అయ్యాయని వెల్లడించింది. ధరల్లో స్థిరత్వంతోపాటు వడ్డీ రేట్లు తక్కువగా ఉండడం ఇందుకు కారణమని తెలిపింది. క్రితం ఏడాదితో పోలిస్తే 92% వృద్ధి నమోదైంది. ఏప్రిల్-జూన్‌లో 27,453 యూనిట్లు అమ్ముడయ్యాయని తెలిపింది.

**ఆఫీస్ స్పేస్ లీజింగ్..**

దేశంలో ఎనమిది ప్రధాన నగరాల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ జూలై-సెప్టెంబర్‌లో 1.25 కోట్ల చదరపు అడుగులు నమోదైంది. గతేడాది ఇదే కాలంలో ఇది 47 లక్షల చదరపు అడుగులు ఉంది. ప్రధానంగా ఐటీ రంగం కారణంగా ఈ స్థాయి డిమాండ్ వచ్చిందని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది.

To Advertise Call
9440662699

# ఎపిఎస్ఎస్‌డిసి- అపిటాలతో ఐఎస్ బి హైదరాబాద్ ఒప్పందం

- యువత ఉపాధి పొందేలా నైపుణ్యాలు అందించడమే లక్ష్యం
- బిహేవియరల్ స్కిల్స్, బిజినెస్ లిటరసీ తదితర కోర్సుల్లో శిక్షణ
- ఒక్కో కోర్సులో 40 గంటల పాటు శిక్షణ
- శిక్షణ పూర్తి చేసిన వారికి జాయింట్సర్టిఫికేషన్




అమరావతి: రాష్ట్రంలోని ఔత్సాహిక యువత, విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా నైపుణ్య శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐ.ఎస్.బి)తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐఎస్ బి కార్యాలయంలో ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి సమక్షంలో ఎపిఎస్ఎస్‌డిసి ఎండి ఎన్. బంగారరాజు, ఐఎస్ బి ప్రొఫెసర్ దీపమణిలు బిహేవియరల్ స్కిల్స్, (ప్రవర్తనా నైపుణ్యాలు), బిజినెస్ లిటరసీ స్కిల్స్ (వ్యాపార అక్షరాస్యత నైపుణ్యాలు)పై శిక్షణ ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సీఈవో అనిల్ కుమార్ టెంటు, ఐఎస్బి ప్రొఫెసర్ దీపమణిలు డిజిటల్ లిటరసీ(డిజిటల్ అక్షరాస్యత), ఎంటర్ ప్రినియల్ లిటరసీ స్కిల్స్ పై ఒప్పందం చేసుకున్నారు. నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో వస్తున్నమార్పులకు తగ్గట్టుగా ఎంపిక చేసిన కోర్సులలో శిక్షణను ఇవ్వడం కోసం ఐఎస్ బితో ఈ ఒప్పందం చేసుకున్నారు. ఔత్సాహికవేత్తలు, నిరుద్యోగ యువతకు మార్కెట్ లో ఉన్న ధరకంటే చాలా తక్కువ ఫీజుతో నైపుణ్య శిక్షణ ఇవ్వడంతోపాటు పరిశ్రమలలో ఉద్యోగాలు పొందడానికి అనుగుణంగా యువతను తీర్చిదిద్దాలన్నదే ఈ ఒప్పందం యొక్క ముఖ్య లక్ష్యం.

ఎపిఎస్ఎస్‌డిసితో ఐఎస్బి చేసుకున్న ఒప్పందంలో బిజినెస్ లిటరసీ ప్రోగ్రామ్ కింద ఫౌండేషనల్ లెర్నింగ్, ఫంక్షనల్ లెర్నింగ్, మేనేజ్మెంట్ లెర్నింగ్ అంశాలపై 40 పాటు శిక్షణ ఇస్తారు. అలాగే బిహేవియరల్ స్కిల్స్ ప్రోగ్రామ్ కింద మేనేజింగ్ సెల్ఫ్, మేనేజింగ్ ఇంటర్ పర్సనల్ ఇంటరాక్షన్స్, వర్కింగ్ ఎఫెక్టివ్ లి ఇన్ ఆర్గనైజేషన్స్ అంశాలపై 40 గంటల పాటు శిక్షణ ఇస్తారు. ఈ కోర్సులను ఐఎస్బి మార్కెట్ లో ఉన్న రేట్ల కంటే తక్కువ ఫీజుకు అందించనుంది. కోర్సులు విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఏపీఎస్ఎస్‌డీసీ, ఐ.ఎస్.బి సంయుక్తంగా సర్టిఫికేట్ ప్రదానం చేస్తుంది.

ఈ సందర్భంగా ఎపిఎస్ఎస్‌డిసి ఎండి ఎన్. బంగారరాజు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో బిహేవియరల్ స్కిల్స్, బిజినెస్ లిటరసీ ప్రోగ్రామ్ స్కిల్స్ ప్రతి విద్యార్థికి అవసరమని అందువల్లే ఐఎస్ బి లాంటి సంస్థలతో కలిసి శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ శిక్షణ ద్వారా యువత ఉద్యోగాలు చేసేందుకు అవసరమైన నైపుణ్యాలు పొందుతారని చెప్పారు. యువతకు విద్యతోపాటు సాఫ్ట్ స్కిల్స్ లాంటి ఇతర నైపుణ్యాలు కల్పించాలన్న కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని ఆయన చెప్పారు.

అంతకుముందు ఈ ఎంవోయూ కార్యక్రమానికి ఆన్ లైన్ ద్వారా హాజరైన ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఐఎస్ బి లాంటి సంస్థలు ఇచ్చే కోర్సుల్లో శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు, యువతలో విశ్వాసం పెరుగుతుందని..ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం ఐఎస్బి ప్రొఫెసర్, డిప్యూటీ డీన్ దీపమణి, ప్రొఫెసర్డిప్యూటీ డీన్ మదన్ పిల్లుట్ల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాల్లో తాము కూడా భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను అంచనా వేసి.. వాటిని అందిపుచ్చుకునేలా ఈ కోర్సులను ప్రత్యేకంగా రూపొందించామని.. ఇవి విద్యార్థులు, ఔత్సాహికవేత్తలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డితోపాటు ఎపిఎస్ఎస్‌డిసి ఎండి ఎన్. బంగారరాజు, అపిటా సీఈవో అనిల్ కుమార్, ఎపిఎస్ఎస్‌డిసి సీజీఎం సత్యప్రభ, ఐఎస్బి ప్రొఫెసర్, డిప్యూటీ డీన్ దీపమణి, ప్రొఫెసర్డిప్యూటీ డీన్ మదన్ పిల్లుట్ల,ఐఎస్బి ఎక్స్టర్నల్ రిలేషన్స్ డైరెక్టర్ అండ్ హెడ్ డీఎన్వీ కుమారగురుతోపాటు అపిటా అధికారులు పాల్గొన్నారు.

## 'మా' అధ్యక్షుడిగా మంచు విష్ణు ఘనవిజయం

- 107 ఓట్ల ఆధిక్యంతో ప్రకాశ్‌రాజ్‌పై గెలుపు
- పెద్దన్న పాత్రలో మోహన్‌బాబు, చిరంజీవి
- ఇకపై మూవీ ఆర్టిస్ట్స్ ఎలక్షన్స్ జరగకుండా ఏకగ్రీవంగా జరిగేలా పెద్దలు నిర్ణయించాలని నేను కోరుకుంటున్నాను -మోహన్‌బాబు



**రాజధాని వార్తలు, డెస్క్:** 'మా' అధ్యక్షుడిగా మంచు విష్ణు విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు చిరంజీవి."'మా' నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మంచు విష్ణు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఇతర విజేతలందరికీ పేరు పేరునా అభినందనలు.. నా శుభాకాంక్షలు. ఈ నూతన కార్యవర్గం మూవీ ఆర్టిస్టులందరి సంక్షేమానికి పాటుపడుతుందని ఆశిస్తున్నాను. 'మా' ఇప్పటికీ, ఎప్పటికీ ఒకటే కుటుంబం. ఇందులో ఎవరు గెలిచినా మన కుటుంబం గెలిచినట్టే. ఆ స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని నమ్ముతున్నాను" అని చిరంజీవి ట్వీట్ చేశారు.

COVID -19
HELPLINE
104

## అన్నపూర్ణ అవతారంలో రాజశ్యామల అమ్మవారు



**రాజధాని వార్తలు,** విశాఖ: విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఆదివారం నాలుగో రోజు రాజశ్యామల అమ్మవారు అన్నపూర్ణ అవతారంలో దర్శనమిచ్చారు. ఓ చేతితో గరిట, మరో చేతితో అన్నపాత్ర చేతపట్టి భక్తులకు జ్ఞాన భిక్షను ప్రసాదిస్తున్నట్లు అమ్మవారి అలంకరణను తీర్చిదిద్దారు. అన్నపూర్ణ అవతారంలో ఉన్న రాజశ్యామల అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అన్నపూర్ణ అవతారానికి విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి హారతులిచ్చి, పూజలు చేశారు. అనంతరం విశాఖ శ్రీ శారదాపీఠం అధిష్టాన దేవత రాజశ్యామల అమ్మవారి నిజరూపానికి విశేష అభిషేకం నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారిని అభిషేకించారు. విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన శత చండీయాగం శాస్త్రోక్తంగా కొనసాగుతోంది. మరోపక్క వేద పండితులు వనదుర్గ మహావిద్య పారాయణ చేపట్టారు. రాజశ్యామల అమ్మవారి మూలవిరాట్ వద్ద శ్రీ చక్రానికి నవావరణ అర్చన కొనసాగుతోంది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురానికి చెందిన డాక్టర్ ధూళిపాళ ప్రభాకర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీమత్ దేవీ భాగవత పారాయణ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు.

**కీ"శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు గారికి ఘన నివాళులర్పించిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి**



**రాజధాని వార్తలు,** విశాఖ: ఈరోజు(10-10-2021) కీ"శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు గారి మీ..స్మృతి పథంలో (గళ నివాళి ) సందర్భంగా ద్వారకానగర్ బి. వి. కె. కాలేజీ ఎదురుగా గల పౌర గ్రంథాలయం జరిగిన సభలో పాల్గొన్న వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.

ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ముఖ్య నేతల,ప్రముఖులు, మేధావులు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, సీనియర్ పాత్రికేయులు, ఇంకా వివిధ రంగాలకు చెందిన అనేక మంది ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## Great Indian Women Awards conferred




New Delhi: Recently Great Indian Women Awards were conferred to prominent women who've achieved excellence in different spheres. Awardees were handed over this prestigious award by Ms.Baby Rani Maurya the then Hon'ble Governor of Uttranchal at India International Centre, Delhi. Some of the key awardees were Padmashree Ms. Shovna Narayan ,Ms.Raavi Birbal Advocate, Dr. Pankaj Mittal Secretary General of the Association of Indian Universities, Dr.Darshani Priya, journalist, Dr.Rashmi Singh IAS, Dr.Urvashi Makkar, Director IMS. Baby Rani Maurya, Hon'ble Governor emphasised on how women are achieving in every sphere. Mr. Onkaneshwar Pandey,Senior Journalist, emphasised that he believes in equality and that it is something we need worldwide. Ms. Raavi Birbal,Advocate who was conferred with the award title "Impact Making Woman Thought Leader" talked about recent development of laws and building of sound economy. Many senior dignitaries were present at the function.


**ప్రభుత్వ ప్రీ-మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహము (హాస్టల్)**

**6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే మైనారిటీ విద్యార్థులకు ఈ వసతి గృహములో 100 మందికి చేరుటకు అవకాశము కలదు.**

**అర్హతలు:** ఏదేని మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలి. (ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, సిక్కులు అయి ఉండాలి), తల్లితండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలలో రూ.1లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షలలోపు ఉండాలి. తెల్ల రేషన్ కార్డు దారులై ఉండాలి. నాన్ లోకల్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఎస్.సి., ఎస్.టి., బి.సి, ఓ.సి విద్యార్థులకు 10%, వికలాంగులకు 3% సీట్లు రిజర్వు చేయబడినవి.

**సదుపాయాలు:** ఈ వసతి గృహమునందు విద్యార్థులకు ఉచిత వసతితో పాటు, భోజనము, పాలు, గ్రుడ్లు, రాగిజావ, దుస్తులు, బెడ్‌సీట్స్, నోట్‌బుక్స్ మరియు కాస్మొటిక్స్ తదితర వసతులు కల్పించబడును.

**వివరములకు సంప్రదించవలసిన చిరునామా:**

జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కార్యాలయం, గోపాలరెడ్డి రోడ్, స్టేట్ గెస్ట్‌హౌస్ కాంపౌండ్, విజయవాడ, ఫోన్ : 0866-2975206.
వసతి గృహ సంక్షేమాధికారి, డో.నెం. 39-5-7బి, మసీద్ వీధి, దర్గాహా ఇస్లామియా హైస్కూల్ ఎదురుగా, లబ్బీపేట, విజయవాడ. సెల్ : 8008234928.


## అప్పుడే 6జీ టెక్నాలజీపై పనులు ప్రారంభించిన కేంద్రం

న్యూఢిల్లీ: ఇంకా 5జీ టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి రాకముందే అప్పుడే 6జీ టెక్నాలజీ మీద పనులు ప్రారంభించాలని కేంద్రం పేర్కొంది. ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికామ్ పరిశోధన %ڈ% అభివృద్ధి సంస్థ సీ-డీఓటీని ప్రపంచ మార్కెట్ కు అనుగుణంగా 6జీ, ఇతర భవిష్యత్ టెక్నాలజీల మీద పనులు ప్రారంభించాలని టెలికాం కార్యదర్శి కె రాజరామన్ కోరారు. ఇప్పటికే శామ్ సంగ్, హువావే, ఎల్ జీ కొన్ని ఇతర కంపెనీలు 6జీ టెక్నాలజీలపై పనిచేయడం ప్రారంభించాయి.

ఈ టెక్నాలజీ 5జీ కంటే 50 రెట్లు వేగంగా ఉంటుందని, 2028-2030 మధ్య వాణిజ్యపరంగా అందుబాటులోకి రానున్నట్లు భావిస్తున్నారు. వొడాఫోన్ ఐడియా భారతదేశంలో ట్రయల్స్ సమయంలో అత్యధిక గరిష్ట వేగం 3.7 జీబీపీలను సాధించినట్లు పేర్కొంది. దేశంలోని రిలయన్స్ జియో నెట్ వర్క్ టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) సెకనుకు 20 మెగాబిట్ వద్ద 4జీ టాప్ స్పీడ్ ను నమోదు చేసింది.

అక్టోబర్ 1న డీఓటీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రాజరామన్ టెక్నాలజీ వాణిజ్యీకరణపై దృష్టి పెట్టాలని, వేగవంతమైన సాంకేతిక వాణిజ్యీకరణ కోసం సి-డిఒటిలో ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేయడాన్ని పరిగణనలోకి తీసుకోవాలి అని సీ-డీఓటీకి సూచించారు. ఇప్పటికే అమెరికా, చైనా వంటి దేశాలు 6జీ టెక్నాలజీ అభివృద్ధి, పరిశోధనలకు సంబంధించిన పనులు ప్రారంభించాయి. ఇప్పుడు వాటితో పోటీగా మన దేశంలో కూడా నూతన టెక్నాలజీల పనిచేయాలని డీఓటీ పేర్కొంది. ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ, మిక్స్ డ్ రియాలిటీ కలిసిన %శ=% టెక్నాలజీతో.. ఎంటర్‌టైన్‌మెంట్, మెడిసిన్, సైన్స్, విద్య, తయారీ పరిశ్రమల బౌండరీలను 6జీ పెంచనుంది.

## విదేశీ కంపెనీను కొనుగోలుచేసిన రిలయన్స్..!

- **గ్రీన్ ఎనర్జీ దిశగా రిలయన్స్..! విదేశీ కంపెనీను కొనుగోలుచేసిన రిలయన్స్..!**

రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ 44వ ఏజీఎం సమావేశంలో రిలయన్స్ వచ్చే మూడేళ్లలో గ్రీన్ ఎనర్జీరంగంలో భారీగా ఇన్వెస్ట్ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా గ్రీన్ ఎనర్జీ దిశగా రిలయన్స్ అడుగులు వేస్తోంది. రిలయన్స్ న్యూ ఎనర్జీ సోలార్ అక్టోబర్ 10న ఆర్ఈసీ సోలార్ హోల్డింగ్స్‌ను 771 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యంలోని రిలయన్స్ న్యూ ఎనర్జీ సోలార్ లిమిటెడ్ చైనా నేషనల్ బ్లూస్టార్ కో లిమిటెడ్ నుంచి ఆర్ఈసీ సోలార్ హోల్డింగ్స్‌లో 100 శాతం వాటాను కొనుగోలు చేసినట్లు తెలిసింది.

హెటెరోజంక్షన్ టెక్నాలజీ (హెచ్‌జెటి) యాక్సెస్‌తో గ్లోబల్-స్కేల్ ఫోటోవోల్టాయిక్ సెల్స్ తయారీలో దిగ్గజ ప్లేయర్‌గా మారడానికి ఆర్ఐఎల్ పనిచేస్తోంది. 2030 నాటికి 100GW సౌరశక్తిని ఉత్పత్తి చేయాలని రిలయన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఏడాది పునరుత్పాదక శక్తి విషయంలో భారత్ లక్ష్యంగా పెట్టుకున్న 450GW సౌరశక్తికి మద్దతుగా నిలుస్తోందని కంపెనీ రిలయన్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆర్ఈసీ ప్రధాన కార్యాలయం నార్వేలో ఉంది. రిజనల్ హబ్స్ నార్త్ అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, ఆసియా పసిఫిక్ రిజన్‌లో ఉన్నాయి.

## '5 ట్రిలియన్ ఎకానమీ.. అబ్బో కష్టమే'

భారత ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్న తీరుపై ఆర్థిక వేత్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ సీ రంగరాజన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కోవిడ్ వ్యాప్తిని అడ్డుకోవడంలో సరైన నిర్ణయాలు తీసుకోకుంటే మరో ఆర్థిక ముప్పు తప్పదని హెచ్చరించారు. ఇక్ఫాయ్‌లో జరిగిన ఓ సదస్సులో ఆయన పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు.

**అప్పట్లో**

కరోనా సంక్షోభం తలెత్తడానికి ముందు వరకు భారత ఆర్థిక వ్యవస్థ ఆశాజనకంగానే ఉందన్నారు. 2019లో 2.3 ట్రిలియన్ డాలర్లతో దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండేదని, అప్పుడు ఆర్థిక వృద్ధి రేటు 9 శాతంతో కొనసాగిందని గుర్తు చేసుకున్నారు . అదే స్పీడు మరో ఐదేళ్లు కొనసాగి ఉంటే 2025 నాటికి ఇండియా ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకుని ఉండేది అని రంగరాజన్ అన్నారు.

**పరిష్కారం అయ్యేవి**

భారత ఆర్థిక వ్యవస్థ ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుకుని ఉంటే దేశంలో నెలకొన్ని ఎన్నో సామాజిక రుగ్మతలకు పరిష్కారం లభించేంది. అట్టడుగు వర్గాలకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యేవన్నారు. కానీ కరోనా ఎఫెక్ట్ వల్ల అనుకున్న లక్ష్యాన్ని ఇప్పుడు సాధించడం కష్టమేననంటూ ఆయన అభిప్రాయపడ్డారు.

**కీలకం**



కరోనా మొదటి వేవ్ ప్రజల ఆరోగ్యం మీదకంటే దేశ ఆర్థిక వ్యవస్థను బాగా దెబ్బ తీసిందని, సెకండ్ వేవ్ ఆర్థిక వ్యవస్థ కంటే ప్రజల ఆరోగ్యం మీద ఎక్కువ ప్రభావం చూపిందని రంగరాజన్ అన్నారు. మొత్తంగా కరోనా వల్ల రోజువారి కూలీల జీవితం దుర్భరంగా మారిందన్నారు. ప్రస్తుతం వారికి ఉపాధి దొరకడం, జీవించడం కష్టంగా మారిపోయాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు

**తేరుకోవాలి**

మన ఆర్థిక సమస్యలు తీరాలంటే ఇప్పుడున్న వృద్ధి రేటు సరిపోదని, కచ్చితంగా పెంచాల్సిందేనని రంగరాజన్ అభిప్రాయపడ్డారు. మరోవైపు కరోనా థర్డ్ వేవ్ ముప్పు పొంచి ఉందన్నారు. దాన్ని కాచుకుంటూ ఎకానమీనీ బలోపేతం చేయాలన్నారు. అది జరగాలంటే ఓ వైపు వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే దానికి సమాంతరంగా వైద్య ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు మెరుగు కావాలని, అక్కడ పెట్టుబడులు పెరగాలని ఆయన సూచించారు.

Reachout to 2 Lakh readers
via Rajadhani Vartalu
Call us: 94406 62699

COVID HELPLINE 104, STATE CONTROL
NUMBER:0866 2410978

'S' Rice Suppliers
"Eat Healthy Rice"
Vijayawada
9849741984

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com